




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 1, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




10లో

## ఇక, ప్రతి నెల 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్'

- ఇక, ప్రతి నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్'..
- మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామ సభలు, హెల్త్ క్యాంపులు..
- ఏడాదిలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు - రూ.162 కోట్ల వ్యయం..
- 5 పిల్లర్లతో పటిష్ఠంగా 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ'..
- సంజీవని ప్రాజెక్టుపై సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు..



2లో

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

- ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
- ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం
- టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి
- నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు?

న్యూఢిల్లీ, రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే



## ఇస్ఫహాన్ అణు కేంద్రంపై బాంబుల వర్షం!

- 'బంకర్ బస్టర్లు' ప్రయోగించిన అమెరికా
- అణుకేంద్రం వద్ద భారీగా మంటలు
- పేలుళ్లతో దద్దరిల్లిపోయిన టెహ్రాన్
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు
- కువైట్ చమురు నౌకలో భారీగా మంటలు
- దుబాయ్‌లో ఇద్దరు భారతీయులకు గాయాలు

## తెలంగాణలో చికెన్ షాపులు బంద్

మార్జిన్ పెంచాలని డిమాండ్

తెలంగాణ వ్యాప్తంగా సుమారు 50 వేల రిటైల్ చికెన్ షాపులు




2లో

## 'రాజకీయ రాబందులు" కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ ఆగ్రహం..



- మిడిల్ ఈస్ట్ సంక్షోభంపై కాంగ్రెస్ తీరు దారుణం..
- రాజకీయ రాబందుల్లా ప్రవర్తించారు..
- ప్రధాని మోడీ విమర్శలు..

## యుద్ధానికి త్వరలో తెర!

- సన్నిహితులతో ట్రంప్ వ్యాఖ్యలు?
- హోర్ముజ్ నుంచి చమురు తెచ్చుకోండి
- నాటో దేశాలపై అధ్యక్షుని ఆగ్రహం



వాషింగ్టన్: ఇంటా బయటా తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో ఇరాన్‌పై యుద్ధానికి వీలైనంత త్వరగా తెర దించేందుకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు

## ఉన్నపళంగా కురిసిన వాన

# రైతులకు భారీ నష్టం

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు
- జగిత్యాల జిల్లాలో 9 వేల ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం
- మామిడి, మొక్కజొన్న, వరి, నువ్వు పంటలు దెబ్బతిన్నాయి
- నిజామాబాద్లో పసుపు దిగుబడులు వర్షానికి తడిసి నష్టం
- వడగళ్ల వానల హెచ్చరికతో రైతుల్లో ఆందోళన
- మరోవైపు 13 జిల్లాల్లో 40°C పైగా ఉష్ణోగ్రతలు నమోదు



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నపళంగా కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గాలివాన బీభత్సం సృష్టించింది. జగిత్యాల జిల్లాలో 20 మండలాల పరిధిలో 126 గ్రామాల్లో సుమారు 9,393 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. మామిడి తోటలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. దాదాపు 6,162 ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలాయి. అలాగే

(మిగతా 2వ పేజీలో)




## శుభకార్యం ఏదైనా ఈ అనాధ పిల్లలకు ఆకలి తీర్చడమే మా లక్ష్యం -- కపిల్ కుమార్ అగర్వాల్



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

మంగళవారం 31/3/26న, ఇషా రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి నిరుపేద పిల్లలకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఏ రూపంలోనైనా, మీ ఇంట్లో ఏ శుభకార్యమైనా సరే, ఈ పిల్లలకు అన్నం పెట్టడమే మా సంఘం యొక్క లక్ష్యం. మా సంస్థ ద్వారా ఈ పేద, నిరుపేద పిల్లలకు ఆహారం అందించాలనేది మా సంకల్పం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఇతర సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, సునీల్ దరాడే మరియు పాక సతీష్ యాదవ్ కూడా ఇషా రెడ్డిని అభినందించారు

## శంకరెడ్డిపల్లి తండాలో విపత్కర పరిస్థితి.. తాగునీరు లేక అల్లాడిపోతున్న జనం..



తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తున్న

గిరిజనులుడ మిషన్ భగీరథ ఉన్నా నీరు రాక తండాల్లో తీవ్ర ఎద్దడి. వికారాబాద్ జిల్లా శంకరెడ్డిపల్లి తండాలో బోరు ఎండిపోవడంతో ప్రజలు నానాకష్టాలు పడుతున్నారు. పూర్తి వివరాలు కథనం లోపల తెలుసుకుందాం పదండి ...పట్టణాల్లో అభివృద్ధి పెరిగిపోతున్నా.. గిరిజన తండాల్లో మాత్రం ఇప్పటికీ మౌలిక సమస్యలు ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. అందులో ముఖ్యంగా తాగునీటి కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం శంకరెడ్డిపల్లి తండాలో పరిస్థితి చూస్తే ఆ బాధ మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం మిషన్ భగీరథ ఉన్నప్పటికీ.. ఇక్కడ నీరు మాత్రం అందడం లేదు. వేసవి కాలం వచ్చేసరికి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. తండాలో ఉన్న ఒక్కగానొక్క బోరుబావి కూడా ఎండిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతి ఉదయం గ్రామానికి దూరంగా ఉన్న వ్యవసాయ బోర్ల దగ్గరకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం ఇక్కడి ప్రజలకు నిత్యకృత్యంగా మారిపోయింది. కిలోమీటర్ల దూరం నడిచి నీళ్లు మోసుకొచ్చే పరిస్థితి మహిళలు, వృద్ధులు, చిన్నారులపై ఎక్కువ భారాన్ని మోపుతోంది. తాగునీటి కోసం పడుతున్న ఈ కష్టాలు వారి రోజువారీ జీవనాన్ని కష్టతరం చేస్తున్నాయి. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటేడ కేవలం వేసవిలోనే కాదు, కొన్నిచోట్ల వానాకాలంలో కూడా ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొనడం. ఇది తండాల్లో నీటి సమస్య ఎంత తీవ్రమైందో చెబుతోంది. తండాలు గ్రామ పంచాయతీలుగా మారినా.. మౌలిక సదుపాయాలు మాత్రం ఆ స్థాయిలో అభివృద్ధి చెందలేదని స్థానికులు వాపోతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ హామీలు ఇస్తున్నాడ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం రోజూ పడుతున్న కష్టాలు తగ్గాలంటే వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గిరిజన తండాల్లో తాగునీటి సమస్యను తాత్కాలిక పరిష్కారాలతో కాకుండా.. దీర్ఘకాలిక ప్రణాళికలతో పరిష్కరించడం అవసరం. లేకపోతే అభివృద్ధి కథలు కేవలం మాటలకే పరిమితమవుతాయి.. నేలమీద పరిస్థితులు మాత్రం మారవు.ఇది తండాల్లో నీటి సమస్య ఎంత తీవ్రమైందో చెబుతోంది. తండాలు గ్రామ పంచాయతీలుగా మారినా.. మౌలిక సదుపాయాలు మాత్రం ఆ స్థాయిలో అభివృద్ధి చెందలేదని స్థానికులు వాపోతు న్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ హామీలు ఇస్తున్నాడ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం రోజూ పడుతున్న కష్టాలు తగ్గాలంటే వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గిరిజన తండాల్లో తాగునీటి సమస్యను తాత్కాలిక పరిష్కారాలతో కాకుండా.. దీర్ఘకాలిక ప్రణాళికలతో పరిష్కరించడం అవసరం. లేకపోతే అభివృద్ధి కథలు కేవలం మాటలకే పరిమితమవుతాయి..నేలమీద పరిస్థితులు మాత్రం మారవు.

# సి. ఎస్.ఆర్ కాలనీ గౌతమ్ ప్లే హైస్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్

**విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే అద్భుతమైన వేదిక -- కరస్పాండెంట్ వెంకటయ్య యాదవ్**

**పలు ప్రదర్శనలో ఆలరించిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు**







హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ సి.ఎస్.ఆర్ కాలనీ గౌతమ్ ప్లే హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ప్రాజెక్టులు ఇంటి వస్తువులతో తక్కువ ఖర్చుతో శాస్త్రీయ సూత్రాలను నేర్చుకోవడానికి ఉత్తమమైనవి కాగితం వంతెన బలం, నీటిలో తేలే డ్రాయింగ్ మరియు ప్రాజెక్టులు, చిన్న బాలల తో దేవత మూర్తుల వేషధారణ, విద్యార్థులతో శాస్త్రీయ సూత్రాలను నేర్చుకోవడానికి ఉత్తమమైనవి ప్రదర్శించి ఆకట్టుకునే ప్రదర్శనలు చిన్న విద్యార్థులు చేశారు ఈ విద్యార్థులకు మోటివేషన్ గా పాఠశాల కర స్పాండెంట్ వెంకట యాదవ్ తెలిపారు ఈ కార్యక్ర మంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు

# కుషాయిగూడ డిపో గౌరవ అధ్యక్షులుగా పనగట్ల చక్రపాణి గౌడ్

కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 31 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కుషాయిగూడ డిపో గౌరవ అధ్యక్షులు గా పనగట్ల చక్రపాణి గౌడ్ ను ఎన్నుకున్నారు. బుధవారం కుషాయిగూడ బస్ డిపో లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, టి జి ఎస్ ఆర్ టి సి బీసీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.కుషాయిగూడ డిపో మానేజర్ వేణుగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నుకున్న సభ్యులను వారికి పరిచయం చేశారు. అనంతరం తిన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టీజేఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ కి అనుక్షణం అందరికీ అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య వచ్చినా యాజమాన్యంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తా అని ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారపు నర్సయ్య, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వీరమల్ల అనిల్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, టిఆర్పి జిల్లా యువత అధ్యక్షులు సింగం అరుణ్ పటేల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధయక్షులు నీరుడు శాలిని, జిల్లా నాయకులు ప్రవీణ్,జిల్లా యువజన కార్యదర్శి మహేష్ గౌడ్, అభిరామ్, కమలాకర్,రాచమల్ల లక్ష్మయ్య, గడ్డం శ్రీధర్ యాదవ్, సోషల్ మీడియా మురళి, భరత్, ప్రవీణ్, సాయి, బాసిద్, నజ్రిన్ సుల్తానా, అనిల్, జి. కృష్ణ కుమార్ , పులిపాటి శ్రీనివాస్, రాంగిరివార్ నర్సింగ్ రావు, ఈ కార్యక్రమ నిర్వాహకులు టి జి ఎస్ ఆర్ టి సి బి సి యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్. సంపత్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పొన్న హరికిషన్, జాయింట్



సెక్రటరీ సాజిద్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుర్గేష్ గౌడ్, కార్యదర్శి శోకం వెంకన్న, యాదగిరి, అంజయ్య, గందమళ్ళ కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు ధర నిర్ణయించే అధికారం కల్పించాలి : మైలపల్లి

**రైతు దేశానికి వెన్నుముక.**

**గిట్టుబాటు ధర లేక ఆలూ రైతు దిగాలు**

**కలిచివేసిన వేసిన సంగారెడ్డి సంఘటన**



కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 31 : రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించే అధికారం రైతులకే కల్పించాలని ప్రముఖ విశ్లేషకులు, సీనియర్ నాయకులు మైలపల్లి రాజారావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కోహిర్ ప్రాంతంలో దిగాలు పడ్డ ఆలు రైతు సంఘటనపై ఆయన స్పందించారు. సుమారు 12 ఎకరాల్లో పండించిన ఆలుగడ్డకు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రోడ్డుపాలు చేశారు. దేశానికి వెన్నుముక అయిన రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, ఉత్పత్తి చేసే వస్తువులకు ఆయా కంపెనీలు ఈ విధంగా అయితే ధరమ్ నిర్ణయిస్తాయో అదేవిధంగా రైతు పెట్టుబడి పెట్టి పండించిన పంట కూడా ధరను నిర్ణయించే అధికారం ఉండాలన్నారు. దినసరి కూలీల రోజు వేతనం సుమారు వెయ్యి రూపాయల వరకు ఉంటే రైతు పండించిన పంట లో భాగంగా కూరగాయలను వేరడానికి వచ్చే దినసరి కూలీల ఖర్చులు కూడా రాకపోవడం విచారకరమన్నారు. కిలో ఆలుగడ్డ హోల్ సేల్ మార్కెట్లో రెండు మూడు రూపాయల ధర పలకడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతులకు అది చేస్తాం, ఇది చేస్తాం అని ప్రగల్బాలు పలికే ప్రభుత్వాలు రాయితీలను పక్కనపెట్టి రైతు పండించే పంటకు ధర నిర్ణయించే అధికారం కలిపితే చాలు అన్నారు. రైతు ఆర్థికంగా నిలదొక్కుతుంటే దేశ ఆర్థిక పరిస్థితి సైతం కుదుటపడుతుందన్నారు. రైతు పండించిన పంటను మార్కెట్కు తరలించాలంటే అందుకు అయ్యే ఖర్చులు సైతం పంట అమ్మితే రాకపోవడం మన రైతుల పాలిట దౌర్భాగ్యం అన్నారు. 50 కేజీల ఆలుగడ్డలు మార్కెట్ కు తరలిస్తే బస్తాకు 100 నుంచి 200 రూపాయలు ధరకు పలకడం రైతు ఆర్థిక పరిస్థితికి సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు.

మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీరెల్లి నారాయణ అనే రైతు ఆలుగడ్డ పంటపై సుమారు 8 లక్షల రూపాయల వరకు నష్టపోయారంటే రైతు సంఘం ఏ విధంగా ఆయా రంగంలో నిలదొక్కుకుంటుందని అన్నారు. ఇప్పటికైనా అన్నపూర్ణ రాష్ట్రంగా పేరొందిన దేశంలో రైతు పండించిన పంటకు ధర నిర్ణయించే అధికారం కల్పించాలని, కనీసం గిట్టుబాటు ధర అయినా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు తగ్గట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి అండగా నిలవాలన్నారు.

# తెలంగాణలో స్కూల్స్‌కి వేసవి సెలవులు ఎప్పటినుంచంటే.? ఈసారి భారీగానే..

తెలంగాణ ప్రభుత్వం 2026 వేసవి సెలవుల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభమవుతాయి. ఆ వివరాలు ఇక్కడ తెలుసుకోండి. ఓ సారి స్టోరీపై లుక్కేయండి మరి.ఎగ్జామ్స్ చివరి దశకు చేరుకున్నాయ్. స్టూడెంట్స్ అందరూ కూడా సమ్మర్ హాలిడేస్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తీపికబురు వచ్చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ముందుగానే సెలవులను ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజుల పాటు సెలవులు లభించనున్నాయి.



**ఇది చదవండి: ఇంట్లో ఎవరైనా చనిపోతే ఎన్ని రోజుల వరకు పూజలు చేయకూడదంటే.?**

**పాఠశాలల పునఃప్రారంభం..**

వేసవి సెలవుల అనంతరం 2026-27 విద్యా సంవత్సరానికి గానూ పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభం కానున్నాయి. సెలవుల ప్రకటనతో అటు విద్యార్థులు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు వేసవి ప్రయాణాలకు సిద్ధమవుతున్నారు. కాగా, సెలవుల కంటే ముందే సిలబస్ పూర్తి చేయడంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే, అవసరమైతే వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించి విద్యా ప్రణాళికను సజావుగా పూర్తి చేయాలని ప్రభుత్వం పాఠశాల యాజమాన్యాలకు సూచించింది. తీవ్రమైన ఎండలు ప్రారంభం కాకముందే సెలవుల తేదీలను ప్రకటించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాట్ల ను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

### హాజరైన రాష్ట్ర సగర సంఘం నాయకులు- బిసి నాయకులు



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ పక్కన ఈ నెల 11 వ తేదీన ప్రతిష్ఠించనున్న సంఘ సంస్కర్త, బీసీ ల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాట్ల ను రాష్ట్ర మంత్రులుపొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు దానం నాగేందర్, నవీన్ యాదవ్,ముఠా గోపాల్, భీర్ల ఐలయ్య, ఫిషరీస్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ హనుమంత్ రావు, బీసీ కుల సంఘాల చైర్మన్ గణేష్ చారి, తెలంగాణ బీసీ జేఏసీ కో-చైర్మన్, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర, సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు శ్రీ మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, రాష్ట్ర యువజన సంఘం సంయుక్త కార్యదర్శి చందు సగర తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన వృక్షశాస్త్ర అధ్యాపక బృందం

### ప్రొఫెసర్ తిరు కోవెల శ్రీనివాస్ ను సన్మానించిన వృక్ష శాస్త్ర అధ్యాపక సంఘం.....




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31 శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయంప్రతిపత్తి కరీంనగర్ లోని వృక్షశాస్త్ర విభాగం నందు ఏర్పాటు చేసిన పరిశోధన కేంద్రాన్ని, వృక్ష శాస్త్ర విభాగాన్ని వివిధ కళాశాలల అధ్యాపకులు సందర్శించారు. ప్రత్యేకించి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ వృక్షశాస్త్ర విభాగాధిపతి, వారి బృందం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట వృక్ష శాస్త్ర విభాగ బృందం అధ్యాపకులు సందర్శించి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ తిరుకోవల శ్రీనివాస్ తో చర్చించి ప్రయోగశాలను సందర్శించి పరిశోధనల గురించి అవగాహన, పరిశోధన పత్రాల సమర్పణ, పరిశోధన పత్రాలు వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ఏ విధంగా ప్రచురించాలి, పరిశోధన పత్రాల్లో ఉండాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపక బృందం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి కరీంనగర్ లో జీవ శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ నల్ల మనోజ్ కుమార్, రేఖా రాణి, ప్రియాంక, మౌనిక, రమ్య, అత్యా సుల్తానా, అనిత, రవళి కృష్ణ, లక్షెటిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంధ్యారాణి తదితర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ పడాల తిరుపతి,డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్, డా. కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారు. తదనంతరం వివిధ కళాశాల నుంచి వచ్చేసిన వృక్ష శాస్త్ర అధ్యాపక బృందం ఆచార్య తిరు కోవెల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

# న్యూ గాయత్రి నగర్ కాలనీ వాసులు

### డ్రైనేజీ లైన్ కొరకు యంయల్ఏ కి వినతి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 31: మహేశ్వరం నియోజకవర్గం జీ.హెచ్.యం.సి పరిధిలోని వార్డు నం.59లో గల న్యూ గాయత్రి నగర్ కాలనీ వాసులు మంగళవారం యం.యల్.ఏ క్యాంపు కార్యాలయం నందు మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి ని కలిసి కాలనీ పరిధిలోని రోడ్డు నం.1 నందు డ్రైనేజీ లైన్ కొరకు మరియు రోడ్డు నం.3 నందు రోడ్డు వేయుట గురించి ఎంఎల్ఏ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆర్కల భూపాల్ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప మరియు నాయకులు సిరూర్ బాలరాజ్తదితరులు పాల్గొన్నారు.

# హోమియో డాక్టర్ జి. దుర్గాప్రసాద్ రావుకు లయన్స్ ఉగాది నేషనల్ పురస్కారం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 31 :


సీనియర్ హోమియోపతి వైద్యుడు డాక్టర్ గన్నంరాజు దుర్గాప్రసాద్ రావును ప్రతిష్టాత్మక లయన్స్ ఉగాది నేషనల్ పురస్కారంతో సత్కరించారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని లయన్స్ భవన్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉగాది సంబరాల చైర్మన్ లయన్ డా. ఈ.ఎస్. సూర్యనారాయణ మాస్టర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. లయన్స్ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఈ.ఎస్. సూర్యనారాయణ మాస్టర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ 320ఏ తొలిసారిగా ఈ పురస్కారాలను అందజేస్తోందని తెలిపారు. సమాజానికి సేవలందిస్తున్నవారిని గుర్తించి గౌరవించడం సంస్థ ముఖ్య లక్ష్యమని అన్నారు.పురస్కారం స్వీకరించిన డా. దుర్గాప్రసాద్ రావు నిర్వాహకులకు ముఖ్యంగా డా. సూర్యనారాయణ మాస్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులకు తాను ఉచిత హోమియో వైద్యం అందిస్తానని ప్రకటించారు. ఆయన ప్రకటనకు సభలోని సభ్యుల నుంచి ఘనంగా చప్పట్లు లభించాయి.

# కాసువాగు భూములపై రైతులతో కెఎల్ఆర్ సమీక్ష

– రెవెన్యూ, పోలీస్ అధికారులతో వివరాలు తెలుసుకున్న కిచ్చెన్న



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 31: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధి బాలాపూర్ మండలం నాదర్ గుల్ గ్రామంలోని సర్వే నెంబర్ 613 భూముల సమస్యపై రైతులతో కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడారు .మంగళవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి ఎస్సీ, బీసీ రైతులు... తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను ప్రైవేట్ బడా బాబులు కబ్జాలు చేస్తున్నారని... తమ అవసరాలను ఆసరా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాసువాగు రైతులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 31: మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి బాలాపూర్ 62 వ డివిజన్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన బల్గూరి సురేష్ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.20,000/- చెక్కును మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ రాలబండి కుమార్ గౌడ్ బల్గురి సురేష్ , బర్ల శ్రీనివాస్; మరియు తదితరులు పాల్గొన్నారు.



### బాలేపల్లి లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31

జగిత్యాల రూరల్ మండలంలోని బాలేపల్లి గ్రామం లో హనుమాన్ మాలధారులు మంగళ వారం రోజున ఘనంగా హనుమాన్ శోభా యాత్ర నిర్వహించారు. ప్రత్యేకంగా ఆంజనేయస్వామి చిత్రపటంతో హనుమాన్ మాలధారణ స్వాములు శివాలయం నుంచి గ్రామ పుర వీధుల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర చేశారు. మహిళా భక్తులు నీళ్ల బిందెలతో ఎదురెల్లి నీళ్లు పోసి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు, మాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## భగీరథ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం బడ్జెట్ ను పెంచాలని మంత్రికి రాష్ట్ర సంఘం వినతి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం బడ్జెట్ ను పెంచాలని కోరుతూ రాష్ట్ర సగర సంఘం నాయకులు మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం శ్రీ సగర భగీరథ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ అన్ని జిల్లాలకు బడ్జెట్ ను అందజేయడం జరిగింది. అన్ని జిల్లాలతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్సవాలను హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని, బడ్జెట్ ను సరిపడే విధంగా కేటాయిస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రికి విన్నవించారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆద్వర్యంలో మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, రాష్ట్ర యువజన సంఘం సంయుక్త కార్యదర్శి చందు సగర తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను ఘనంగా సన్మానించిన వార్డ్ మెంబర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవిని అల్లీపూర్ గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యుడు అనుమల్ల రాజ్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తన వార్డులో నెలకొన్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఒక గొప్ప వరం..సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 31: మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి జిల్లెలగూడ పరిధిలో మంజూరి అయినటువంటి రూ.40,000/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారు శారద కి యంయల్ఎ క్యాంప్ కార్యలయం నందు మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి చేతులమీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్ పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యల

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని రాయికల్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీసు సుదీర్ రావు పేర్కొన్నారు. మంగళ వారం రాయికల్ పట్టణం లోని గాంధీ చౌరస్తాలో డ్రంకెన్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహన ప్రమాదాలు జరిగి వైద్యం ఖర్చులు అధిక భారంగా మారుతున్నాయి అని, విలువైన ప్రాణాలు పోతున్నాయని అందరు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు, మద్యానికి ఇలాంటి అలవాట్లు దూరంగా ఉండాలి అని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అర్జున్, సుమన్, కురుసం తిరుపతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామ రథానికి అల్లీపూర్ లో ఘన స్వాగతం, ఊరేగింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31

అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామ రథానికి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికి సీతారాముల విగ్రహాలకు అయోధ్య పూజారి, అల్లీపూర్ పూజారి వినయ్ (ఉపసర్పంచ్) ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సీతా రాముల వారికి మహిళలు ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో రామ నామ సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, బండారి ముత్తయ్య, వార్డ్ మెంబర్ అనుమల్ల రాజకుమార్, ప్రశాంత్ పొట్టవత్తిని నాగభూషణం, గొడ్డండ్ల శ్రీనివాస్, రాజగోపాల్, పరమేశ్వర్, ఉమేష్, సిరిపురం ఆనందం, అంజన్న దీక్ష స్వాములు, మహిళలు, భక్తులు, అల్లిపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### బోయ లింగస్వామి మాదిగ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 31 కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాలు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలి,పెన్షన్లు కూడా ఇస్తామన్న హమిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెటు ్టకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలలో కూడా రాయితీలు కల్పించాలని కోరారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు, జైళ్లను సైతం అనుభవించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా చాలా నష్టపోయామని అన్నారు.గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారు లకు చాలా అన్యాయం జరిగిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించడం సంతోషించదగ్గ విషయం అని, అలాగే ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ఉద్యమకారులను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు.



## పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం..

### - ఎంఈఓ గురువా రావు.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 31చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా చౌటుప్పల్ డివిజన్ సమావేశాల్లో చౌటుప్పల్ మండల ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరము 10వ తరగతి ఉత్తీర్ణతను యాదాద్రి జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని అన్నారు.ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా పావని రమేష్ గౌడ్ లను ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కెవి కృష్ణారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తండా కృష్ణంరాజు, మంజుల, షాహిదా బేగం, కే కృష్ణారావు, మూర్తి, శ్రీనివాస్, భాస్కరాచారి, షమీమ్, కృష్ణారావు, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## క్యాలెండర్ మారింది.. రూల్స్ కత్తి వేలాడుతోంది.. నేటి నుంచి కొత్త ఐటీ చట్టం..!

ఏప్రిల్ ఫస్ట్.. అంటే ఇన్నాళ్లు ఓ ఓపీనియన్. ఇప్పుడు అది మరో లెవల్, ఇవాళ్టి నుంచి సామాన్యుల జేబులపై భారీ ప్రభావం తప్పదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లోని నిబంధనలు అమల్లోకి వచ్చేది నేటి నుంచే. కొన్ని కష్టంగా ఉన్నా కొన్ని కొందరికి ఇష్టంగా ఉన్నా.. రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్.. ఏదేమైనా క్యాలెండర్ మారింది. రూల్స్ కత్తి వేలాడుతోంది.ఏప్రిల్ ఫస్ట్.. అంటే ఇన్నాళ్లు ఓ ఓపీనియన్. ఇప్పుడు అది మరో లెవల్, ఇవాళ్టి నుంచి సామాన్యుల జేబులపై భారీ ప్రభావం తప్పదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లోని నిబంధనలు అమల్లోకి వచ్చేది నేటి నుంచే. కొన్ని కష్టంగా ఉన్నా కొన్ని కొందరికి ఇష్టంగా ఉన్నా.. రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్.. ఏదేమైనా క్యాలెండర్ మారింది. రూల్స్ కత్తి వేలాడుతోంది.మార్చి నెల ముగిసింది. ఏప్రిల్ వచ్చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంతోపాటు.. ఆదాయపు పన్ను చట్టం 2026 అమల్లోకి వచ్చేసింది. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పన్ను శ్లాబ్‌లు, రేటు మార్పులు.. ట్యాక్స్ నిబంధనలు ఆటోమేటిక్‌గా ఏప్రిల్ 1 నుంచి.. అంటే నేటి నుంచే అమల్లోకి వచ్చాయి.ఉద్యోగుల టేక్ హోమ్ శాలరీలో కోతఏడాదికి ఎంత సంపాదన? ఎంతుంటే అంతంటే సరిపోదు. 13 లక్షల రూపాయలు దాటితే ట్యాక్స్ వాత..! అదే ఏడాదికి 12 లక్షల రూపాయలు ఆదాయం ఉన్న వాళ్లకు నేటి నుంచి రాజ్యపూజ్యమే.12 లక్షల 75 వేల రూపాయల వరకు ఇన్‌కమ్ ఉన్న వాళ్లు ఎలాంటి పన్ను కట్టక్కర్లేదు. ఇది ఖుషీ కా బాత్. కానీ ఉద్యోగులకు మాత్రం టేక్ శాలరీలో కటింగ్ తప్పదు. కొత్త లేబర్ చట్టాల ప్రకారం బేసిక్ శాలరీని 50 శాతంగా ఫిక్స్ చేయడంతో.. పీఎఫ్ కటింగ్స్ పెరిగి, చేతికొచ్చే జీతం తగ్గుతుంది. ప్రావిడెంట్ ఫండ్ రూల్స్‌లోనూ మార్పులు చేర్పులు అమలవుతాయి. ఏడాదికి 20లక్షల రూపాయలకు పైగా సంపాదించేవాళ్లు ఇకపై పీఎఫ్ కంట్రిబ్యూషన్‌పై పన్ను చెల్లించాల్సి రావచ్చు.బ్యాంకింగ్ రంగంలోనూ కీలక మార్పులుబ్యాంకింగ్ రంగంలోనూ కీలక మార్పులు వచ్చేశాయి. జీరో బ్యాలెన్స్ అకౌంట్ల శకం ముగిసినట్టే. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు మినిమం బ్యాలెన్స్ రూల్స్‌ను అమలు చేయనున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలలో యూపీఐ ద్వారా 5 సార్లు మించి క్యాష్ తీస్తే 23 రూపాయల చార్జీ పడనుంది.కొత్త లేబర్ చట్టాల ప్రకారం బేసిక్ శాలరీని 50 శాతంగా ఫిక్స్ చేయడంతో.. పీఎఫ్ కటింగ్స్ పెరిగి, చేతికొచ్చే జీతం తగ్గుతుంది. ప్రావిడెంట్ ఫండ్ రూల్స్‌లోనూ మార్పులు చేర్పులు అమలవుతాయి. ఏడాదికి 20లక్షల రూపాయలకు పైగా సంపాదించేవాళ్లు ఇకపై పీఎఫ్ కంట్రిబ్యూషన్‌పై పన్ను చెల్లించాల్సి రావచ్చు.బ్యాంకింగ్

# రామోజీ పేట లో ఘనంగా ఆద్యాత్మిక మహోత్సవం, గోపూజ

### హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బృందం





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 31

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని రామోజీ పేట గ్రామంలో మంగళవారం రోజున సాయంత్రం గ్రామ హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు ఆయిలేని రాజారెడ్డి అధ్వర్యం లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ విషక తీర్థ స్వామి శ్రీ సత్యానంద ఆశ్రమం అనుగ్రహ బాషణం పాల్గొన్న భక్తులకు ప్రజలకు ఆద్యాత్మిక అనుభూతిని ఇవ్వడం జరిగింది. మరొక్క ముఖ్య వక్త నాగారాజు ఆర్ యేస్.యస్ జిల్లా కార్యవహ జగిత్యాల పాల్గొన్నారు. గ్రామంలో ని భక్తులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామోజీ పేట, భూపతిపూర్, మూటపెల్లి, కొత్తపేట, ఒడ్డె రకాలని గ్రామాల్లో నుండి వచ్చిన భక్తులు చాలా శ్రద్ధగా విన్నారు. ఈ సమ్మేళనం లోని కార్యక్రమములు మొదటగా సామూహిక భజన, వచ్చిన మాతల చే గోపూజ కార్యక్రమము చాలా చక్కగా చేయగా దాని వలన వచ్చేటువంటి అద్భుత ఫలితాలను వారు చక్కగా వివరించి చెప్పగా హిందూ సమ్మేళనం లో పాల్గొన్న భక్తులు హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు, ప్రజలు ఎంతో చక్కగా శ్రద్ధ గా వారియొక్క సందేశం లు ఎంతో అనుభవం అనుభూతిని కలిగించే కలిగించే విధంగా చాలా మంచి అనుభూతిని ఇచ్చిందని పలువురు భక్తులు లు అన్నారు. స్వామి జి లను గ్రామంలో ఉన్న వివేకానంద విగ్రహం నుండి మహిళలు గ్రామంలోని నాయకులు హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద ఎత్తున మంగళ హారతి లతో స్వగతం పలికినారు. స్వామి వారి ని శ్రీ రామాలయం వరకు ఎదురు కొని ఆలయంలో ఆలయం చెఎర్మన్ కోల రాజు, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దశీ సుధీర్ రెడ్డి, హిందూ సమ్మేళనం నిర్వాహకులు అయిలెని రాజారెడ్డి, దుగ్యాల రమాపతిరావు, జక్కుల గురు మల్లారెడ్డి, వేల్పుల స్వామి యాదవ్, హరీష్ రావు, లక్ష్మణరావు, గుజ్జుల మోహనరెడ్డి, గంగారెడ్డి, సాయి కృష్ణ, హనుమాన్ స్వామి లు, ఇద్దశీ తిరుపతి రెడ్డి, పల్లి కొండా రవి కిరణ్, అనుమల్ల సత్యనారాయణ, రేవంత్, నాగరాజు, ప్రవీణ్, మహేష్, మల్లయ్య, మల్లారెడ్డి, రాజేందర్, సురేష్, రమేష్, శంకర్, శేఖర్, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన

### మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,

### హర్షం వ్యక్తం చేసిన 12వ,19వ వార్డు ప్రజలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 31

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని 12వ,19వ,వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ నిరూపించారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట మేరకు, కట్ట మైసమ్మ చెరువు పైన నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ ప్రారంభించారు.ముఖ్యంగా గృహిణులు, కాలనీవాసులు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ట్రాన్స్ఫారం సమస్యను చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, దృష్టికి తీసుకు వెళ్లగా, స్పందించిన అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మోగుదాల పావని రమేష్ గౌడ్, మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 12వ ,19వ,వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యంనీ.12వ,19వ వార్డులో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మోగుదాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దేప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ బాబు శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్,వర్కాల రాము గౌడ్, ఇప్ప వెంకటేష్, మలిగే మల్లేష్, రవితేజ, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# వేసవికాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..

### చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 31 చౌటుప్పల్ మండల,పట్టణ కేంద్రంలోని వేసవి కాలంలో చాలా మంది ప్రజలు వారి యొక్క ఇంటి డాబాలపైన,ఆరుబయట వరండాలలో కుటుంబ సమేతంగా నిద్రించుచున్నారు.ఈ సమయములో చాలా మంది ఇంటి కి తాళాలు వేయకుండా డోర్ లు దగ్గరికి వేసి నిద్రిస్తున్నారు, ఇదే ఆదునుగా భావించి దొంగలు ఇండ్లలోకి ప్రవేశించి విలువైన బంగారం,వెండి విలువైన వస్తువులు, నగదును దొంగిలించడం జరుగుతుందని సీఐ మన్మథ కుమార్ అన్నారు.కొందరు పండుకొని ఉండగా వారి మెడలో నుండి బంగారు పూస్తేల త్రాడు ఇతర విలువైన వస్తువూలు దోచుకుని వెళుతున్నారు. అదేవిధంగా శుభకార్యాల నిమిత్తం పొరుగు గ్రామాలకు బంధువుల ఇంటికి వెళ్ళువారు, తగు జాగ్రత్తలు తీసుకొగలరు. వీలైతే ప్రతి ఒక్కరూ వారి స్తోమతకు తగ్గ కేమరాలు అమార్చు కోగలరు.అనుమానాస్పద వ్యక్తులు మీకు కనిపించినచో వెంటనే 100కు డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు.అదే మాదిరిగా ప్రతి గ్రామములొ పట్టణంలోని కాలనివాసులు తప్పకుండ కేమరాలు అమార్చుకోవాలి. వీరితో పాటి చిన్నపాటి షాప్ ల నుండి పెద్ద పెద్ద షాప్ ల వరకు మరియు అన్నీ కంపనీల వారు తప్పనిసరి కేమరాలు అమార్చుకోవాలి, అవి పని చేస్తున్నాయలేదా చూసుకోవాలి.




# పంటల వైవిధ్యీకరణ పై అవగాహన సదస్సు







వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 31

మంగళవారం తేది: 31.03.2026 రోజున జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వారి ఆధ్వర్యంలో పంటల వైవిధ్యీకరణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయ సహ పరిశోధనా సంచాలకులు, డావ హరిష్ కునూర్ శర్మ మాట్టాడుతూ వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా గోధుమలు, పెసర, మినుము, కంది పంటలను వేయగలరని సూచించారు. అదే విధంగా ప్రత్తి పంటను నవశీబరు మాసంలోనే తీసివేసి పెసర, మినుము పంటులను వేయాలని సూచించారు. మార్కెట్ ధర పంట విస్తీర్ణం పెరిగిన ఎడల పెరుగుతుందని కూడా సంచించారు. ఆదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలకు మారాలని, ఆయిల్ పామ్ తోటల సాగు వైపు వెళ్ళాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీల గురించి వివరించారు. వరి పండించే క్షేత్రాల్లో సన్నరకాలను ఎంపిక చేసుకోవాల్సిందిగా తెలిపారు. కోతుల బెడదను తగ్గించుకోవడానికి రైతులందరు కలిసి సామూహికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంటల వైవిధ్యీకరణ, పంటల సరళి గురించి డా॥ స్పందన భట్, సీనియర్ శాస్త్రవేత్త ఆగ్రానమే క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఆలూరు రైతు మెక్కొండ రాంరెడ్డి మాట్లాడుతూ కూరగాయల యాశీత్రీకరణ, సబ్సిడీల గురించి వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల తోటల వైపు మొగ్గు చూపాలని వారి అనుభవాన్ని పంచుకున్నారు. అదే విధంగా వెంకటేష్ కూడా వరికి ప్రత్యామ్నాయంగా సపోటా, కూరగాయల పెంపకం వైపు మొగ్గు చూపి సాఫ్టవేర్ ఉద్యోగి కంటే ఎక్కువగా సంపాదించవచ్చును అని తెలిపారు. రైతు రామ్ కిషన్ కోతుల బెడద తగ్గించుకోవటానికి సామూహికంగా చర్యలు చేపట్టాలని వారి అనుభవంను తెలిపారు. అనంతరం కిష్టంపేట రైతు చల్లగరిగే తిరుపతి మాట్లాడుతూ జగిత్యాల రూరల్ చల్ గల్ లో ఉన్న వ్యవసాయ వాలంటరీ క్షేత్రాన్ని వ్యవసాయేతర పరిశ్రమలకు మల్లించడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇట్టి క్షేత్రశీ లో వ్యవసాయ హార్టికల్చర్ కళాశాల నిర్మించాలని, అలాగే ప్రభుత్వ సబ్సిడీలలో సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కోతుల నివారణకు కొరకు రైతులకు మార్గదర్శం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలైన అల్లిపూర్, కిష్టంపేట, ఆలూరు, వెల్దుర్తి, పెంబట్ల, లచ్చక్కపేట, బుగ్గారం నుంచి రైతులు, అదే విధంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్ర వేత్తలు డా॥ పి.రవి, డావ ఎన్. సాయినాథ్, వై. స్వాతి, కె.రామకృష్ణ మొదలగు వారు పాల్గోనడం జరిగింది.